
# పది కిలోల ఐఈడీ బాంబు నిర్వీర్యం







**చర్ల, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ చందన్ బహారా పోలీస్ స్టేషన్ నగరి ప్రాంతం పరిధిలోని ఫార్సియా గ్రామం నుండి ఇన్ఫార్మర్ నుండి అందిన సమాచారం ఆధారంగా ఆ మార్గంలో నక్సలైట్లు ఐఈడీలను అమర్చుతున్నట్లు సమాచారం అందింది. చుట్టుపక్కల అటవీ ప్రాంతాల్లో నక్సలైట్ కార్యకలాపాల గురించి కూడా సమాచారం అందింది. సమాచారం ఆధారంగా ఎస్పీ ధమ్తారి సూరజ్ సింగ్ పరిహార్ ఆదేశాల మేరకు, ఏ ఎస్ పీ శైలేంద్ర పాండేతో కలిసి డి ఆర్ జి నగరి ,బి డి ఎస్ బృందం సంయుక్త పోలీసు దళాన్ని శనివారం నక్సల్ వ్యతిరేక ఆపరేషన్, శోధన కోసం పంపారు. శోధన సమయంలో, పోలీసు బృందం చందన్ బహారా ట్రాఫిక్ మార్గంలో అనుమానాస్పద స్థితిలో 10 కిలోల కమాండ్-టిప్డ్ ఐ ఈ డి ని కనుగొంది. డి ఆర్ జి బృందం రక్షణలో బి డి ఎస్ బృందం యొక్క అప్రమత్తత సాంకేతిక నైపుణ్యంతో దానిని సురక్షితంగా భద్రతా బలగాలు నిర్వీర్యం చేసి నాశనం చేశారు. ఈ చర్య కారణంగా నక్సలైట్ ల కుట్రను బలగాలు భగ్నం చేసారు .




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం | 13 | అక్టోబర్ | 2025 ◆ పేజీలు : 5





5 లో..





# ఆరోగ్య రక్షణకు... మరో ముందడుగు

- వైద్య సేవల్లో వినూత్న మార్గం
- సూపర్ స్పెషాలిటీ క్యాంపులతో కొత్త మైలురాయి
- సింగరేణి హాస్పిటల్ చెంతకే ఆత్యాధునిక సేవలు
- సమయానుసార హెల్త్ చెకప్ తో ముందస్తు రక్షణ
- సీఎండి బలరాం మార్గదర్శకత్వంలో వైద్య విభాగం చైతన్యం
- ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం

సింగరేణి గనుల్లో పని చేసే కార్మికుల ఆరోగ్యం ఎప్పుడూ సవాలు. బొగ్గు ధూళి, పొగ, శారీరక ఒత్తిడి, నిరంతర షిఫ్ట్ ల జీవనం..ఇవన్నీ కలసి ప్రతి కార్మికుడి శరీరాన్ని నిత్యం పరీక్షిస్తున్నాయి. ఈ పరిస్థితిని గుర్తించిన సింగరేణి సంస్థ, గత కొన్నేళ్లుగా ఉద్యోగులు, వారి కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం పలు కొత్త చర్యలు చేపడుతోంది. ఇందులో ముఖ్యమైనది ప్రస్తుత కాలంలో మొదలైన సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంపులు. వీటిని కేవలం వార్షిక కార్యక్రమంగా కాకుండా, ఉద్యోగుల శారీరక స్థితిని దృష్టి లో ఉంచుకొని సమయానుసారం సమీక్షగా నిర్వహించడం గమనార్హం. హైదరాబాదులోని ప్రముఖ ఆసుపత్రుల నిపుణులను తీసుకువచ్చి ఉద్యోగులు, పదవీ విరమణ చేసిన సిబ్బంది, వారి కుటుంబాలకు నేరుగా సింగరేణి పరిసర ప్రాంతాలలోనే మెడికల్ సేవలు అందించడం అభినందనమైనధిగా పలువురు కొనియాడుతున్నారు. యాజమాన్యం చేసిన ఈ వినూత్న నిర్ణయం ద్వారా సింగరేణి వైద్య విభాగం కొత్త దిశలో మరో ముందడుగు వేసింది.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి



# లాభాల పంట పండించండి

## ప్రభుత్వం అండగా ఉంటుంది

- ఆయిల్ ఫామ్ సాగుతో ... రైతుకు ఆర్థిక భరోసా
- ఆయిల్ ఫామ్ సాగుతో దేశం స్వయం సమృద్ధి చెందుతుంది
- దేశంలోనే పామాయిల్ పంటకు రోల్ మోడల్ గా తెలంగాణ మారుతుంది
- 3 లక్షల మెట్రిక్ టన్నుల ఫ్రూట్ బంచ్ క్రస్సింగ్ సాధించిన ఆయిల్ ఫేడ్ అధికారులకు అభినందనలు.... రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల
- నియోజకవర్గ రైతులు ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్నారు.
- ఆయిల్ ఫామ్ రైతుకు అన్ని విధాలా సహాయం అందిస్తాం... ఎమ్మెల్యే జారే
- పామాయిల్ పంట వేస్తే మీకు ఆర్థికంగా అండ ఉన్నట్టే... ఆయిల్ ఫేడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి
- ఆయిల్ ఫామ్ రైతులు అధునాతన పద్ధతులను పాటించాలి.... కలెక్టర్ జితేష్ వి పాటిల్

2 లో...

# మేము బతకాలా...చావాలా..?

- భద్రాచలం-చర్ల రహదారిలో వేలాదిగా నిలిచిపోయిన ఇసుక లారీలు
- పలుచోట్ల గోతుల్లో రోడ్లపై ఇరుక్కుపోయిన లారీలు
- ప్రజా జీవనం అస్తవ్యస్తం, రవాణ సదుపాయం సరిగా లేక ప్రజలు అస్తవ్యస్తం
- లారీలను ఆంధ్రా ప్రాంతం నుంచి తిరగనివ్వమని అర్ధరాత్రి ప్రజల ఆందోళన
- పూడిక తీత పేరుతో కొత్త ర్యాంపులకు అనుమతిస్తున్న టీఎస్ఎండీసీ అధికారులు
- నేడు తూరుబాక వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఐదు మండలాల ప్రజలతో మహా ధర్నా
- వేలాదిగా తరలిరావాలని ఏపీ, తెలంగాణ ప్రజలకు పిలుపు

భద్రాచలం-చర్ల రహదారిపై ఉప్పెన విరిగిపడినట్లుగా ఇసుక కోసం వేలాదిగా లారీలుభద్రాచలం నుంచి 55కి.మీ. దూరంలో ఉన్న చర్ల వరకు క్యూలైన్లలో ఐదు ఇసుక ర్యాంపుల వద్ద ఇసుక కోసం వేచి ఉండటం. రాకపోకలు సాగిస్తుండటంతో ప్రజా జీవనం అస్తవ్యస్తంగా తయారైంది. గత మూడు రోజులుగా ప్రజా రవాణాకకు కీలకమైన ఈ రహదారిని లారీలు పొగ మంచులా రోడ్లను ఇరువైపులా ఆక్రమించడంతో ప్రజలలుగగ్గోలు పెడుతున్నారు. చర్ల నుంచి భద్రాచలంకు గంట నుంచి గంటన్నర జర్నీ సాధారణ రోజుల్లో ఉండగా ప్రస్తుతం ఐదు గంటలు పడుతుండటంతో ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. గత పదేళ్లకాలంలో ఇలాంటి పరిస్థితిని మేము ఎప్పుడు చూడలేదని, ప్రజలను ఇంత ఇబ్బందుల పాలు చేయడం పాలక ప్రభుత్వాలకు సమంజసం కాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● భద్రాచలం, ప్రజాజ్యోతి



2 లో..



# లాభాల పంట పండించండి... ప్రభుత్వం అండగా ఉంటుంది

- ఆయిల్ ఫామ్ సాగుతో ...రైతుకు ఆర్థిక భరోసా
- ఆయిల్ ఫామ్ సాగుతో దేశం స్వయం సమృద్ధి చెందుతుంది
- దేశంలోనే పామాయిల్ పంటకు రోల్ మోడల్ గా తెలంగాణ మారుతుంది
- 3 లక్షల మెట్రిక్ టన్నుల ఫ్రూట్ బంచ్ క్రస్సింగ్ సాధించిన ఆయిల్ ఫేడ్ అధికారులకు అభినందనలు.... రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల
- నియోజకవర్గ రైతులు ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్నారు
- ఆయిల్ ఫామ్ రైతుకు అన్ని విధాలా సహాయం అందిస్తాం... ఎమ్మెల్యే జారే
- పామాయిల్ పంట వేస్తే మీకు ఆర్థికంగా అండ ఉన్నట్టే... ఆయిల్ ఫేడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి
- ఆయిల్ ఫామ్ రైతులు






### అధునాతన పద్ధతులను పాటించాలి.... కలెక్టర్ జితేష్ వి పాటిల్

**అశ్వారావుపేట, దమ్మపేట, అక్టోబర్ 12, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో కొలువుతీరిన ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా ఉంటూ అవసరమైన పూర్తి సహకారం అందిస్తుందని, రైతులు వ్యవసాయంలో లాభాల పంట పండించాలని అందుకు ఆయిల్ ఫామ్ సాగును ఎంచుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. దమ్మపేట మండలం లోని అప్పారావుపేట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ వద్ద 2024-25 ఫ్రూట్ ఇయర్ లో అక్టోబర్ 11వ తేదీ నాటికి 3 లక్షల మెట్రిక్ టన్నుల ప్రాసెసింగ్ పూర్తి చేయడంతో పామాయిల్ ప్రాసెసింగ్, సాధించిన విజయాలపై రైతులతో రైతు సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తుమ్మల మాట్లాడుతూ దేశంలోనే పామాయిల్ పంటకు రోల్ మోడల్ గా తెలంగాణ మారుతుందని, ఆయిల్ ఫామ్ సాగు చేసే ప్రతి రైతుకు ఆర్థిక భరోసా కలుగుతుందన్నారు. రాష్ట్రంలోనే 31 జిల్లాలలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు సాధించిందని రైతులు ఆయిల్ ఫామ్ సాగును పెంచుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేసుకుంటున్న రైతులకు ప్రభుత్వం సబ్సిడీలను అందిస్తుందని, పెరుగుతున్న పామాయిల్ సాగు ను దృష్టిలో ఉంచుకొని అవసరమైన ప్రతి దగ్గర ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలను నిర్మిస్తున్నామన్నారు. పామాయిల్ పంట అంటే ఎక్కువ కాలం రైతుకు స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుందని, ఇతర నూనె పంటల కంటే అధిక దిగుబడి వస్తుందన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు పామాయిల్ మొక్కలు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఉద్యానవన శాఖ అధికారులు రైతులకు అవసరమైన సలహాలు సూచనలు అందిస్తూ వారికి అవగాహన కల్పించాలన్నారు. ఒక్క ఏడాదిలో 3 లక్షల టన్నులకు పైగా ప్రాసెసింగ్ జరిగిందంటే ఆయిల్ ఫామ్ యాజమాన్యంతో పాటు రైతుల సహకారం కూడా పూర్తిగా ఉందన్నారు. ఆయిల్ ఫాం సాగు యాజమాన్య పద్ధతులు, ఎరువుల వినియోగం, అంతర పంటల సాగుతో దిగుబడి, లాభాల గురించి ఆదర్శ రైతులతో కొత్తగా పంట వేసే రైతులకు సలహాలు, సూచనలు అందించేలా ఆయిల్ ఫేడ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల ఎకరాల ను టార్గెట్ గా పెట్టుకుని ఆయిల్ ఫామ్ ను సాగు చేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నామన్నారు. పురుగుమందులు ఎక్కువగా వాడడం, యూరియాను అధిక మోతాదులో పంటకు అందించడం వల్ల ఆ విష ప్రభావంతో క్యాన్సర్ ప్రబలే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారన్నారు. పంజాబ్ రాష్ట్ర రైతులను ఉదాహరణగా తీసుకొని ప్రతి రైతు అవసరమైన మేరకే పంటకు ఎరువులు అందించేలా చూసుకోవాలన్నారు.

### నియోజకవర్గ రైతులు ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్నారు.. ఎమ్మెల్యే జారే ...

తొలి నుంచి ఆయిల్ ఫామ్ పంటకు అశ్వారావుపేట నియోజకవర్గం ఆదర్శంగా నిలిచిందని రైతులు పామాయిల్ పంట ద్వారా ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్నారని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. ఆయిల్ ఫామ్ రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారాలు అందిస్తుందని పామాయిల్ పంటను వేసుకోవడం ద్వారా సుదీర్ఘకాలం నికర ఆదాయం పొందవచ్చన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు సంక్షేమానికి, వారు ఆర్థికంగా నిలబడేందుకు ఆయిల్ ఫామ్ పంట వేసుకునేందుకు, రైతులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం పంట వేసేలా ప్రోత్సహిస్తున్నారన్నారు. అందుకు రైతుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నా నన్నారు.

### పామాయిల్ పంట వేస్తే మీకు ఆర్థిక అండ ఉన్నట్టే... ఆయిల్ ఫేడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారు అంటే వారికి ఆర్థికంగా అండ దొరికినట్టేనని ఆయిల్ ఫేడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు ఆయిల్ ఫామ్ సాగు చేసుకుంటే అధిక లాభాలను పొందేందుకు దారి వేసుకున్నట్టేనన్నారు. రైతులు ఆయిల్ ఫామ్ సాగును పెంచుకుంటున్నారని, వారికి ఇబ్బంది లేకుండా మెరుగైన సాంకేతికతతో ఫ్యాక్టరీలను నిర్మిస్తున్నామన్నారు. రైతులకు మంచి ధర ఇచ్చేందుకు ఆయిల్ ఫేడ్ పూర్తి సహకారం అందిస్తుందని అందుకు హామీ ఇస్తున్నామన్నారు.

### రైతులు అధునాతన పద్ధతులను పాటించాలి... కలెక్టర్ జితేష్ వి పాటిల్

ఆయిల్ ఫామ్ రైతులు అధునాతన పద్ధతులను పాటించడం ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ప్రతి రైతు పంటపై పూర్తి అవగాహన పెంచుకుంటూ ఆదాయ స్థిరీకరణకు మార్గం వేసుకోవాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేయడం ద్వారా రైతులు ప్రకృతికి కూడా మేలు చేసిన వారు అవుతారని, ఈ పంటలో అంతర్ పంటలు వేసుకొని నికర ఆదాయం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫేడ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, పలువురు రైతు సంఘం నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

---

# మేము బతకాలా...చావాలా


- భద్రాచలం-చర్ల రహదారిలో వేలాదిగా నిలిచిపోయిన ఇసుక లారీలు
- పలుచోట్ల గోతుల్లో రోడ్లపై ఇరుక్కుపోయిన లారీలు
- ప్రజా జీవనం అస్తవ్యస్తం, రవాణ సదుపాయం సరిగా లేక ప్రజలు అస్తవ్యస్తం
- లారీలను ఆంధ్రా ప్రాంతం నుంచి తిరగనివ్వమని అర్ధరాత్రి ప్రజల ఆందోళన
- పూడిక తీత పేరుతో కొత్త ర్యాంపులకు అనుమతిస్తున్న టీఎస్ఎండీసీ అధికారులు
- నేడు తూరుబాక వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఐదు మండలాల ప్రజలతో మహా ధర్నా
- వేలాదిగా తరలిరావాలని ఏపీ, తెలంగాణ ప్రజలకు పిలుపు

**భద్రాచలం, అక్టోబరు 12, ప్రజాజ్యోతి :** భద్రాచలం-చర్ల రహదారిపై ఉప్పెన విరిగిపడినట్లుగా ఇసుక కోసం వేలాదిగా లారీలు భద్రాచలం నుంచి 55కి.మీ. దూరంలో ఉన్న చర్ల వరకు క్యూలైన్లలో ఐదు ఇసుక ర్యాంపుల వద్ద ఇసుక కోసం వేచి ఉండటం. రాకపోకలు సాగిస్తుండటంతో ప్రజా జీవనం అస్తవ్యస్తంగా తయారైంది. గత మూడు రోజులుగా ప్రజా రవాణాకకు కీలకమైన ఈ రహదారిని లారీలు పొగ మంచులా రోడ్లను ఇరువైపులా ఆక్రమించడంతో ప్రజలలుగగ్గోలు పెడుతున్నారు. చర్ల నుంచి భద్రాచలంకు గంట నుంచి గంటన్నర జర్నీ సాధారణ రోజుల్లో ఉండగా ప్రస్తుతం ఐదు గంటలు పడుతుండటంతో ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. గత పదేళ్లకాలంలో ఇలాంటి పరిస్థితిని మేము ఎప్పుడు చూడలేదని, ప్రజలను ఇంత ఇబ్బందుల పాలు చేయడం పాలక ప్రభుత్వాలకు సమంజసం కాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కలివేరు, కుదునూరు, సుబ్బంపేట గొల్లగూడెం వద్ద వందలాది లారీలు ఇసుక కోసం రోడ్లపై, సమీపంలోని రోడ్లపై సైతం నిలిపి ఉంచారు. చివరకు అత్యవసర సేవలందించే అంబులెన్సులకు సైతం దారి దొరకని పరిస్థితి నెలకొంది.

### పూడిక తీత పేరుతో ఇష్టానుసారంగా టీఎస్ఎండీసీ అనుమతులు...

చర్ల మండలంలో పూడిక తీత (డిస్ల్టిరేషన్) పేరుతో టీఎస్ఎండీసీ అధికారులు ఇష్టానుసారం ఇసుక ర్యాంపులకు అనుమతులు మంజూరు చేస్తున్నారు. చర్ల మండలంలో ఆరు ఇసుక ర్యాంపులు నడుస్తున్నాయి. ఒక్కో క్యారీలో ఆరు నుంచి 6 నుంచి 10 లక్షల క్యూబిక్ మీటర్లకు పైగా ఇసుక తీసేందుకు అనుమతులున్నాయి. ఏపీ, తెలంగాణకు చెందిన వ్యాపారులు ఇసుక వ్యాపారాలు సాగిస్తున్నారు. ప్రతి ఇసుక క్వారీకిన నిత్యం వందల సంఖ్యలో లారీలు నడుస్తున్నాయి. చర్ల, భద్రాచలం, వెంకటాపురంరోడ్లపై వానని వరుసగా నిలుపుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంనన్నారు.





### ధ్వంసమైన రోడ్లతో ప్రజా జీవనం అస్తవ్యస్తం....

గత ఆరు నెలలుగా ఇసుక లారీల రాకపోకలతో భద్రాచలం, వెంకటాపురం, చర్ల రోడ్లు పూర్తి గా పాడైపోయాయి. గుంతలు పడి, తారు రోడ్లు కాస్త మట్టి రోడ్లుగా మారి నిత్యం రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గుంతల్లో ఆటోలు, బైకులు, ఇతర వాళూనాలపై ప్రయాణాలు సాగించే ప్రజలు వణికిపోతున్నారు. వాహనాల వస్తున్న దుమ్ము, దూళి రోడ్లపై ఉన్న గ్రామాల్లోని దుకాణాల్లోని వస్తువులపై పడటంతో దుకాణదారులు విలపిస్తున్నారు. అలాగే రోడ్లపై సంచరించే జంతువులు, పశువులు లారీలు ఢీకొని మృత్యువాత పడుతున్నాయి. కనీసం అంబులెన్సు, 108 వాహనాలు సైతం వెళ్లదేని దుస్థి తిఏర్పడింది.

నేడు తూరుబాక వద్ద బీఆర్ఎస్ ఆధ్యర్యంలో ఐదు మండలాల ప్రజలతో మహా ధర్నా దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామం వద్ద ఆంధ్రా తెలంగాణ సరిహద్దుల్లో తక్షణమే రోడ్ల మర్మత్తులు చేపట్టాలి. అప్పటి వరకు ఇసుక లారీలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్యర్యంలో భారీ మహా ధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాకు భద్రాచలం, చర్ల, వెంకటాపురం, దుమ్ముగూడెం మండలాల ప్రజలతో పాటు ఆం ధ్రాలోని కన్నాయిగూడెం, సీతంపేట, యటపాక తదితర గ్రామాల ప్రజలు హాజరు కావాలని బీఆర్ఎస్ డివిజన్ బాధ్యులు రావులపల్లి రాం ప్రసాద్, దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ నాకకులు కణితి రాముడు, ఎండి జానపపాషాలు పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు మహా ధర్నా ప్రారంభమవుతుందని, ప్రజలందరూ ఇందులో ఖాసస్వాములు కావాలని కోరారు. అలాగే అత్యవసర పనులు ఉన్న వారు మారరాయిగూడెం రహదారి మార్గంలో వెళ్లాలని కోరారు..

### ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే ఎమ్మెల్యే నిద్ర పోతున్నారు...

రావులపల్లి రాంప్రసాద్, బీఆర్ఎస్ నియోజకవర్గ బాధ్యులు ఇసుక లారీల వలన ప్రజలు నరకం చూస్తుంటే స్థానిక ఎమ్మెల్యే మాత్రం తనకేమి సంబంధం లేదన్నట్లు నిద్రమత్తులో నన్నానని బీఆర్ఎస్ నియోకవర్గ బాధ్యులు రావులపల్లిరరాం ప్రసాద్ పేర్కొన్నారు. ఇసుక లారీతతో అసలు రోడ్లే లేకుం డా పోయాయని, ఇసుక లారీలను నిలిపివేసి రోడ్ల మరమ్మత్తులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టకపోతే అన్ని గ్రామాల్లో ఎమ్మెల్యేను అడ్డసస్తామని, స్థానిక ఐఎఎస్ అధికారులు ఇసుక లారీ లనిర్వహణపై నోరు మెదపడం లేనన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**ఇల్లందు, అక్టోబర్ 12, ప్రజాజ్యోతి:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2001–02 వ సంవత్సరంలో ఇంటర్ విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఆనాటి జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. అనంతరం వారికి విద్య నేర్పిన గురువులను శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్రావు, ఉపాధ్యాయులు సాగర్, వేణుగోపాల్, సోమేశ్వర్రావు, జగన్, చంద్రశేఖర్, భూపాల్, రాములు, పూర్వ విద్యార్థులు యాకయ్య, శోభన్, రాంబాబు, శ్రీను, మధు, విజయ్, సారయ్య, కుమార్, మమత, సమత, శ్రీలత, భాను, మనుసర్ భి, లావణ్య పాల్గొన్నారు.

## ఈనెల 14న రాష్ట్రబంద్ కు బీసీ సంఘాల పిలుపు



**టేకులపల్లి, అక్టోబర్12, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండల కేంద్రంలో బీసీకుల సంఘ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యేలా చొరవ చూపాలని కోరారు. బంద్ రోజున వ్యాపార సంస్థలు, ప్రైవేట్ సంస్థలు, విద్యా సంస్థలు,ప్రభుత్వ కార్యాలయాలు అన్నీ కూడా మూసివేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల బీసీ కుల సంఘాల నాయకులు నర్సింగ్ లక్ష్మయ్య, మావునూరి రమేష్, తౌడోజు బిక్షమయ్య,గాడేపల్లి రాములు, చిర్రా వెంకటయ్య, డోర్నాల శ్రీను,లక్కినేని వెంకన్న,కట్టుకొజ్వల సురేష్, ఉరిమెళ్ళ యదాచారి, అనంతుల వెంకన్న,పి హరినాథ్ బాబు,లక్కినేని వెంకటేశ్వర్లు,కే వెంకటేశ్వర్లు, ఎన్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పినపాకలో హాస్టల్‌పై ఆకస్మిక తనిఖీ

- విద్యార్థులతో మానవీయ ముచ్చట్లు






**పినపాక, అక్టోబర్ 12(ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండలంలోని సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్‌ను జిల్లా డిప్యూటీ డైరెక్టర్ (డీడీ) ఏ.శ్రీలత, ఏఎస్‌డబ్ల్యూ హనుమంతరావుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం జరిగిన ఈ తనిఖీలో వారు హాస్టల్ గదులు, భోజన ఏర్పాట్లు, శుభ్రత వంటి అంశాలను పరిగణలోకి తీసుకున్నారు.హాస్టల్ లో ఉన్న విద్యార్థులతో మాట్లాడిన డీడీ శ్రీలత, మీరు మంచి మర్యాదలతో ఉండాలని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా చదువులో ముందంజ వేయాలని సూచించారు. పిల్లలకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉంటే నిర్భయంగా తెలిపాలని, వాటిని పరిష్కరించేందుకు శాఖ సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు.అయితే, హాస్టల్ నిర్వహణపై ఇంకా మెరుగుదల అవసరం ఉన్న అంశాలపై అధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా విద్యార్థుల ఆశయాలు మరియు అవసరాలపై అధిక దృష్టి సారించాలని అధికారులను ఆమె ఆదేశించారు.

# ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె





**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 12, ప్రజాజ్యోతి:** అశ్వరావుపేట నియోజకవర్గంలోని అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల ఎర్రగుంట గ్రామ హైస్కూల్ ప్రాంగణంలో తొలిఅడుగు ఫౌండేషన్ మరియు ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరాన్ని స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఈ శిబిరం ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రాథమిక వైద్య పరీక్షలు, నిపుణుల సలహాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలు సులభంగా వైద్య సేవలను పొందవచ్చని తెలిపారు.ఈ శిబిరంలో 200 మందికి పైగా ప్రజలు వైద్య సేవలు పొందగా, ఓపి చూపించుకొని అవసరమైన మందులు కూడా పొం దారు. ఎర్రగుంటతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ శిబిరంతో ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ, తొలిఅడుగు ఫౌండేషన్ మరియు ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ నిర్వాహకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 12, ప్రజా జ్యోతి:** జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలు జారీ చేశారు.జిల్లాలోని భూసమస్యల పరిష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి మవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నందున, వారి సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు – భూసమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు, కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రజలు – భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి ఉంటుందని, ఇతర సమస్యల పై దరఖాస్తు చేసుకునేవారు కలెక్టరేట్లోని ఇన్వార్డ్ నందు తమ దరఖాస్తులను అందజేసి రసీదు పొందగలరని దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## పత్తికి మద్దతు ధర క్వింటాకు రూ.15 వేలివ్వాలి

- సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు దారావత్ సురేష్ నాయక్ డిమాండ్



**టేకులపల్లి, అక్టోబర్12, ప్రజాజ్యోతి:** పత్తికి మద్దతు ధర క్వింటాకు రూ.15 వేలు ఇవ్వాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పేర్కొన్నారు.ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ పత్తి పంట సీజన్ ప్రారంభమైంది. మార్కెట్ కు అర కొర పత్తి రావడం ప్రారంభమైంది. ప్రభుత్వం ఈ ఏడాది పత్తికి మద్దతు ధర 8010 వేల రూపాయలుగా నిర్ణయించింది అని ఆయన అన్నారు.అకాల వర్షాలతో చేతికి వచ్చే పత్తి పంట తడిసి ముద్దవుతుంది.తేమ 40 శాతం అధికంగా ఉండడం, పత్తి మసక బారి పోతుండడంతో వ్యాపారులు క్వింటాల్‌కు గరిష్టంగా 5500, కనిష్టంగా 5600 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. దీంతో పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆరోపించారు.వాతావరణ అనుకూలించని పరిస్థితులు పెరిగిన ఎరువుల, పురుగుమందుల ధరలు రైతులపై తీవ్రమైన భారం పడడం వల్ల రైతుకు గిట్టుబాటు ధర ఉంటేనే అప్పుల బాధ నుంచి బయటపడతారని ఆయన అన్నారు.పత్తి పంట సాగు చేస్తున్న చిన్న, మధ్యతరగతి రైతులు ఉత్పత్తి వ్యయాలు అధిక ధరలు ఉండటంతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని ఆయన ఆరోపించారు. ప్రస్తుత మార్కెట్ ధర రైతులకీ సరిపడదని, పత్తి క్వింటాకు 15 వేల రూపాయల మద్దతు ధరను కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.రైతుల కష్టాన్ని గుర్తించి,వారి చెమటతో పండించిన పత్తికి న్యాయమైన ధర ప్రభుత్వ అందించడం ధర్మమని ఆయన అన్నారు.పత్తి రైతులకు కనీస మద్దతు ధర రూ.15 వేల రూపాయలు ప్రకటించకపోతే సేవాలాల్ సేన రైతు విభాగ నాయకుల, రైతులతో కలిసి ఉద్యమానికి దిగుతుందని ఆయన ప్రభుత్వాని హెచ్చరించారు.రైతుల అమ్ముకునేందుకు నేరుగా రైతుల చెంతకు సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.రైతే రాజన్న అనే పేరు పేపర్లకే పరిమితం కాకుండా రైతన్న పంటకు గిట్టుబాటు ధరను కల్పించిన రోజే రైతు రారాజు అవుతాడని ఆయన తెలిపారు.

## వనవాసీకి ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్ వితరణ




**చర్ల, అక్టోబర్ 12: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో ఆదివారం డాక్టర్ రామకృష్ణ మాతృమూర్తి సూర్యకాతం వర్ధంతి సందర్భంగా డాక్టర్ పసుపులేటి రామకృష్ణ – డాక్టర్ మిత్రవింద దంపతులు చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయంకు ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్ ను అందచేసారు. ఈ సందర్భంగా విద్యార్ధి నిలయంలో జరిగిన కార్యక్రమంలో వనవాసీ గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్ నరసింహారావు మాట్లాడుతూ రామకృష్ణ – మిత్రవింద, వారి కుమారులు భువన్ కృష్ణ, నిర్మల్ కృష్ణ లు గత ఏడాది సైతం విద్యార్దులకు నెల రోజులకు సరిపడా కిరణా సామాన్లను అందచేసిన విషయాన్ని గుర్తుచేసారు. ఈ ఏడాది కూడా గుర్తుంచుకొని తన మాతృమూర్తి జ్ఞాపకార్థం ఆర్వో వాటర్ ప్యూరిపైయర్ అందించడం అభినందనీయమని అన్నారు. వాతావరణ పరిస్దితుల కారణంగా గత ఆగస్టులో పలువురు విద్యార్దులు అనారోగ్యం బారిన పడ్డారని, ఆనారోగ్య సమస్యకు త్రాగునీరు కూడా ఒక కారణమని గుర్తించిన రామకృష్ణ విద్యార్దుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు స్వచ్ఛమైన నీరు అందించాలనే లక్ష్యంతో వాటర్ ప్యూరిఫైయర్ అందించారన్నారు. రామకృష్ణ తండ్రి కొండలరావు చర్లలో అనేక సంవత్సరాల పాటు జిజిసి సేల్స్ మెన్ గా అంకితభావంతో విధులు నిర్వహించి తన సేవలను అందచేసారని గుర్తుచేసారు. తండ్రి నుంచి అందిపుచ్చుకున్న అంకిత భావాన్ని కుమారుడు పునికిపుచ్చుకొని సేవా గుణంతో ముందుకు సాగడం సంతోషకరమని పేర్కొన్నారు. ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని మరింత మంది దాతలు ముందుకు వచ్చి పేద విద్యార్దుల చదువులకు సహకరించాలని పిలుపునిచ్చారు. పేద విద్యార్దులకు చదువులో వెన్నుదన్నుగా నిలిచి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దడంలో సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ప్రతివ్యక్తి తన సంపాదనలో కొంత మొత్తాన్ని సేవా కార్యక్రమాలను వినియోగించాలని కోరారు. విద్యార్దులు సైతం దాతలు అందచేస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్రమశిక్షణతో చదివితే భవిష్యత్ బంగారుమయంగా ఉంటుందన్న అన్నారు . చదువుకునే సమయంలో సుఖపడితే ఆ తర్వాత జీవితాంతం కష్డపడతారని, అదే చదుకునే వయసులో కష్టపడిడే జీవితాంతం సుఖపడతారనే విషయాన్ని ప్రతి విద్యార్ధి గమనించాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు భోదించే పాఠ్యాంశాలను శ్రద్దతో ఆలకించి విద్యపై దృష్టి సారించడం ద్వారా ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వనవాసీ నిలయ కమిటీ అద్యక్షులు తాటి పాపారావు, కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, కమిటీ సభ్యులు శివరాజు కిషోర్, బుర్రా సత్యనారాయణ మూర్తి, లవన్ కుమార్ రెడ్డి, యాదాల సందీప్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

# జోనల్ ఫారెస్ట్ స్పోర్ట్స్ లో సత్తా చాటిన అధికారులు

- 4 పథకాలను సాధించిన సెక్షన్ ఆఫీసర్ మల్లయ్య.

**జూలూరుపాడు, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు రేంజ్ అటవీ అధికారులు.ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అఫ్ ది గేమ్స్ అండ్ స్పోర్ట్స్ 2025 లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి పథకాలను సాధించారు. కొత్తగూడెం ప్రకాశం స్టేడియం లో గత రెండు రోజులుగా జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద రావు సీనియర్ వెటరన్ షార్ట్ పుట్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. డిస్క్ త్రో విభాగంలో సెక్షన్ ఆఫీసర్ మల్లయ్య మొదటి బహుమతి తో పాటు




నడక పరుగు విభాగంలో21 కిలోమీటర్లు, 200 మీటర్లు 100 మీటర్లు రెండు మూడు బహుమతులనుసాధించి మొత్తం నాలుగు బహుమతులను సొంతం చేసుకున్నారు. నల్లబండపాడు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ చరణ్ 100 మీటర్ల పరుగులు విభాగంలో రెండో బహుమతిని పాపకొల్లు బీట్ అధికారి విజయలక్ష్మి ఐదు కిలోమీటర్ల విభాగంలో రెండో బహుమతి నాలుగు కిలోమీటర్ల




విభాగంలో మొదటి బహుమతిని సాధించారు. మరియు మార్చ్ ఫాస్ట్ టీం విభాగంలో ఐదుగురు ఫారెస్ట్ బీట్ అధికారులు కిషన్, కరీం ,రహీం, విజయలక్ష్మి నరసింహారావు ఉత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానాన్ని సొంతం చేసుకున్నారు . స్పోర్ట్స్ లో పథకాలు సాధించిన అటవీ రేంజ్ అధికారులను ఉన్నతాధికారులు అభినందించారు.

## ఆదివాసి జెఏసి నూతన కమిటీ ఎన్నిక




**చర్ల, అక్టోబర్ 12: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలం లో ఆదివారం ఆదివాసి జేఏసీ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఆదివాసీ జేఏసీ చైర్మెన్ గా కోరం సూర్యనారాయణ ను ఎన్నుకోగా వైస్ చైర్మన్ గా కారం నరేష్, ట్రెజరర్ గా శ్యామల రామారావు, ఊయికే బాలకృష్ణ సోషల్ మీడియా ఇన్చార్జిగా కంగాల అభి ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి హక్కులకై ఆదివాసి చట్టాల కై ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాల రక్షణకై ఆదివాసీలు ఐక్యతతో ముందు సాగుదామని పిలుపునిచ్చారు .జీవో నెంబర్ 3 నీ పునరుద్ధీకరణ కై 1/70 రక్షణకై 5 వ షెడ్యూల్లో ఆదివాసి చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని , ఏజెన్సీలో జడ్పీటీసీ, ఎంపీటీసీలను ఆదివాసీలకే కేటాయించాలని బిసి డిక్లరేషన్ ఏజెన్సీలో చెల్లదని అన్నారు. ఎస్టీ జాబితాలను లంబాడీలను తొలగించాలని జేఏసీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు .గౌరవ సలహాదారులుగా ఇరప శీను మార్కెట్ కమిటీ చైర్మన్ ను ఎన్నుకొన్నారు .ఈ కార్యక్రమం లో తెల్లం రమణయ్య, రిటైర్డ్ టీచర్ బెండబోయిన సత్యనారాయణ, ఇర్ప రాజు దోర ఆదివాసి ఐక్య పరిరక్షణ వేదిక , ఇర్ప జగపతిరావు, ఇర్ప శాంత మాజీ ఎంపీపీ ఆదివాసి సంఘం నాయకులు ఇర్ప వసంత్, వాసం సమస్యలయ్య సోయం రాజారావు మాజీ జడ్పిటి సి, పాయం సత్యనారాయణ , తొమ్మిది తెగల రాష్ట్ర అధ్యక్షులు తాటి రామకృష్ణ తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ సభ్యులు బెండబోయిన మురళీమోహన్, యుటిఎఫ్ జిల్లా నాయకులు నూపా పోతయ్య, నూపా రమేష్, సోమరాజు, అడ్వకేట్ ఫారం ఇరుప సూరిబాబు,మడకం చందు, మూలవాసి సంఘం నూప తిరుపతి మాజీ సర్పంచ్,కారం కన్నరావు మాజీ సర్పంచ్,ఏ టి ఏ లక్ష్మీపతి, పాలవంచ రామారావు, మాజీ ఎంపిటిసి ఇర్ప అర్జున్, సున్నం సుబ్బయ్య, ఆదివాసి సీనియర్ నాయకులు కణితి. భానుప్రకాష్ నాయకులు పాల్గొన్నారు .

## యన్.యమ్.డీ.సి ప్లాంట్ పునరుద్ధరణకు కృషి చేస్తాను : మంత్రి పొంగులేటి



**పాల్వంచ(రూరల్),అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి తాను కృషిచేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు.ఆదివారం పాల్వంచ కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాలె జానకి రెడ్డి ఆధ్వర్యంలో మంత్రిని ఖ మ్మం క్యాంప్ కార్యాలయంలో కలసి వినతిపత్రం సమర్పించారు. పాల్వంచ పట్టణంలోని యన్.యమ్.డీ.సి ప్లాంట్‌కు సంబంధించిన 450 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పరిశ్రమ మూతపడడంతో అనేకమంది ఉపాధి కోల్పోయారని, ఆ ప్లాంట్‌ను పునరుద్ధరించి అభివృద్ధి చేయాలని నాయకులు కోరారు.దీనిపై స్పందించిన మంత్రి, వచ్చే నెలలో సీ.యమ్.డి.తో చర్చించి ప్లాంట్ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ముందుగా మంత్రికి బొకే అందజేసి మర్యాదపూర్వకంగా కలిసిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాణోత్ బాలు నాయక్, యర్రంశెట్టి ముత్తయ్య, బాణోత్ రాము నాయక్, షక్రు నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు ప్రత్యేక అభిషేకం, స్వర్ణ పుష్పార్చన



**భద్రాచలం, అక్టోబరు 12,ప్రజా జ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ఆదివారంను పురస్కరించుకొని అంతరాలయంలో ఆర్జిత సేవలో భాగంగా ప్రత్యేక అభిషేకం, స్వర్ణ పుష్పార్చన సేవ నిర్వహించారు. ఈ సేవలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా నిర్వహించారు. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, వేద ఆశీర్వచనంను వైదిక సిబ్బంది నిర్వహించారు.

## ఘనంగా ప్రపంచ పాస్టర్స్ అప్రిసేషన్ దినోత్సవం





**ఇల్లందు, అక్టోబర్ 12, ప్రజాజ్యోతి:** పట్టణంలోని సత్యనారాయణపురంలో గల బెరాకా ప్రార్థన మందిరంలో ఆదివారం ప్రపంచ పాస్టర్స్ అప్రిసేషన్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం 40 ఏళ్లుగా సంపూర్ణ సేవ చేస్తున్న దైవజనులను జీసస్ క్రైస్ట్ ఆగమన సిద్ధపాటు మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు తాళ్లూరి రత్న ప్రభు శాలువా, జ్ఞాపికలు, వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిషప్ సిహెచ్ శివాజీ, బిషప్ జి తిమోతి, బిషప్ డి సాల్మన్ రాజు, రెవ. బి. బాబురావు, రెవ. కె. ఆదాం, కె. భాగ్యమ్మ, వి. సీయోను, సిహెచ్ పిరిప్పు, జి. ఏలీషా బాబు, పి. ప్రసాదరావు, ఏ. డానియల్, జయరాజు, జాన్ ముల్లర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సూపర్ స్పెషాలిటీ క్యాంపుకు మంచి స్పందన

**కొత్తగూడెం (సింగరేణి), అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన డెక్కన్ హాస్పిటల్ నిపుణులు.. కార్డియాలజీ, న్యూరాలజీ, యూరాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, నేఫ్రాలజీ విభాగాలకు చెందిన వైద్యులు ఈ శిబిరంలో పాల్గొని పరీక్షలు నిర్వహించారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పదవీ విరమణ చేసిన సిబ్బంది సహా పెద్ద సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. మొత్తం 143 మంది రోగులు ఈ క్యాంప్‌లో లబ్ధిపొందారు. అందులో కార్డియాలజీ విభాగంలో 51, 2D ఎకోలో 17, గ్యాస్ట్రో ఎంట్రాలజీ 23, న్యూరాలజీ 48, యూరాలజీ 17, నేఫ్రాలజీ 4 మంది రోగులు పరీక్షలు చేయించుకున్నారు. ఈ హెల్త్ క్యాంప్‌ను చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ యన్. బలరాం ఆదేశాల మేరకు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ సూచనలతో నిర్వహించారు. అడిషనల్ సీఎంవో ఉష పర్యవేక్షణలో ఈ సూపర్ స్పెషాలిటీ క్యాంప్ జరిగింది. ఈ కార్యక్రమంలో అనస్థీషియాలజిస్ట్ కాళేశ్వరరావు, హెల్త్ ఆఫీసర్ డా. లలిత, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ పి.బి. అవినాష్, మెయిన్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. సింగరేణి ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు సంస్థ తీసుకుంటున్న ఈ చర్యలు అభినందనీయమని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.





## సీతారాంపురంలో నూతన మసీదు ప్రారంభించిన ఎమ్మెల్యే జారే

- కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవండి: ఎమ్మెల్యే జారే
- అహింసా మార్గంలో జీవిద్దాం: సిపిఐ నేత సాబీర్ పాషా





**ములకలపల్లి, అక్టోబర్ 12, ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో దావత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.30 లక్షల ఖర్చుతో నిర్మించిన నూతన మసీదును ఆదివారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, "అహింసా మార్గంలో నడుస్తూ కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఖురాన్ గ్రంథంలో మహమ్మద్ ప్రవక్త చెప్పినట్లుగా, సమాజంలో అందరూ సమానంగా జీవించాలి. అంతరాలు లేని సమాజం నిర్మించడంలో మనందరం పాత్ర వహించాలి" అని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్ పాషా మాట్లాడుతూ, "భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తిం చి, లౌకిక ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి మతపరమైన సౌభ్రాతృభావా న్ని పెంపొందించాలన్నారు. హింసకు తావులేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని అన్నారు."ఎదుటివారి బాధను మన బాధగా భా వించి ఆదుకునే స్వభావం పెంపొందించుకోవాలన్నారు. తల్లిదండ్రులు, కు టుంబాన్ని గౌరవించాలి" అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిపి ఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ రావు, జిల్లా నాయకులు బత్తుల అంజి, అంజమ్, సిపిఐ నేత లు ఎం డీ యూసుఫ్, కుర్షిద్ అహ్మద్, గౌస్ పాషా, అహ్మద్ జానీ, తాజీద్దీన్, యూసు ఫ్, రఫీ, ఆరిఫ్, సమీర్, సఫి, సున్నం ముత్తయ్య తదితరులు హాజరయ్యారు.

## గోదావరి బ్రిడ్జిపై నుంచి పడి యువకుడు గల్లంతు

**భద్రాచలం, అక్టోబరు 12,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని గోదావరి బ్రిడ్జిపై నుంచి ఆదివారం ఒక యువకుడు దూకి గల్లంతైన సంఘటన ఇది. చర్ల రోడ్డులోని ఎల్బీసీ కార్యాలయం సమీపంలో నివాసముంటున్న సాయి అనే యువకుడు బ్రిడ్జిపై నుంచి 4వ ఫిల్లరు వద్ద నుంచి కిందకు దూకాడు. సమాచారం అందుకున్న పోలీసులు గజ ఈతగాళ్లను రంగంలోకి దింపి ఆచూకీ కోసం గాలిస్తున్నారు. సాయికి భార్య, కూతురు ఉన్నట్లు సమాచారం. ఆత్మహత్యకు ప్రయత్నించడంకు గల కారణాలు తెలియాల్సి ఉంది.




# ఆరోగ్య రక్షణకు... మరో ముందడుగు





సింగరేణి గనుల్లో పని చేసే కార్మికుల ఆరోగ్యం ఎప్పుడూ సవాలు. బొగ్గు ధూళి, పొగ, శారీరక ఒత్తిడి, నిరంతర షిఫ్ట్ ల జీవనం..ఇవన్నీ కలసి ప్రతి కార్మికుడి శరీరాన్ని నిత్యం పరీక్షిస్తున్నాయి. ఈ పరిస్థితిని గుర్తించిన సింగరేణి సంస్థ, గత కొన్నేళ్లుగా ఉద్యోగులు, వారి కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం పలు కొత్త చర్యలు చేపడుతోంది. ఇందులో ముఖ్యమైనది ప్రస్తుత కాలంలో మొదలైన సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంపులు. వీటిని కేవలం వార్షిక కార్యక్రమంగా కాకుండా, ఉద్యోగుల శారీరక స్థితిని దృష్టి లో ఉంచుకొని సమయానుసారం సమీక్షగా నిర్వహించడం గమనార్హం. హైదరాబాదులోని ప్రముఖ ఆసుపత్రుల నిపుణులను తీసుకువచ్చి ఉద్యోగులు, పదవీ విరమణ చేసిన సిబ్బంది, వారి కుటుంబాలకు నేరుగా సింగరేణి పరిసర ప్రాంతాలలోనే మెడికల్ సేవలు అందించడం అభినందనమైనధిగా పలువురు కొనియాడుతున్నారు. యాజమాన్యం చేసిన ఈ వినూత్న నిర్ణయం ద్వారా సింగరేణి వైద్య విభాగం కొత్త దిశలో మరో ముందడుగు వేసింది.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

- వైద్య సేవల్లో వినూత్న మార్గం
- సూపర్ స్పెషాలిటీ క్యాంపులతో కొత్త మైలురాయి
- సింగరేణి హాస్పిటల్ చెంతకే ఆత్యాధునిక సేవలు
- సమయానుసార హెల్త్ చెకప్ తో ముందస్తు రక్షణ
- సీఎండి బలరాం మార్గదర్శకత్వంలో వైద్య విభాగం చైతన్యం
- ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం

### కార్పోరేట్ తరహా వైద్యం..

సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ యన్. బలరాం మార్గదర్శకత్వంలో సింగరేణి వైద్య విభాగం ఇటీవల కొత్త మైలురాయిని చేరింది. మెడికల్ సర్వీసులను మోడర్న్ చేయడం, హాస్పిటల్ మౌలిక సదుపాయాలను పెంచడం, నిపుణ వైద్యులను క్రమానుగతంగా శిబిరాల ద్వారా తీసుకురావడం ఇవి సింగరేణి వైద్య విభాగానికి కొత్త ప్రతిష్ఠను తెచ్చాయి. పూర్వంలో ఈ తరహా సదుపాయాలు కేవలం పెద్ద హాస్పిటల్ లలోనే లభించేవి. కానీ ఇప్పుడు సింగరేణి యాజమాన్యం విభిన్న ప్రాజెక్టులలో భాగంగా ఇలాంటి సూపర్ స్పెషాలిటీ క్యాంపులు నిర్వహించడం వల్ల ఉద్యోగులు తమ సమస్యలను ముందుగానే గుర్తించుకుని చికిత్స పొందే అవకాశం పెరిగింది. గుండె, కిడ్నీ, న్యూరో, గ్యాస్ట్రో వంటి క్లిష్టవైద్య విభాగాల్లో ప్రత్యేక పరీక్షలు చేయించడం, నివేదికలను రికార్డు చేయించడం, ఇవన్నీ ఆరోగ్య పరిరక్షణకు మేలైన మార్గం అవుతున్నాయి.

### జీవన ప్రమాణం మెరుగు..

ఈ చర్యల వల్ల ఉద్యోగుల ఆరోగ్య స్థాయి మాత్రమే కాకుండా, వారి కుటుంబాల జీవన ప్రమాణం కూడా మెరుగుపడుతోంది. పాత రోజుల్లో చిన్న వ్యాధి కోసం పెద్ద నగరాలకు వెళ్లాల్సిన అవసరం ఉండేది. ఇప్పుడు ఆ సేవలు సింగరేణి గేటు వద్దకే వస్తున్నాయి. దీంతో కార్మికులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక భవిష్యత్తులోఇలాంటి సూపర్ స్పెషాలిటీ క్యాంపులు మరింత విస్తృతంగా, సాంకేతికతతో మిళితమై ముందుకు సాగుతాయని సంస్థ అధికారులు సంకేతాలిస్తున్నారు. ఉద్యోగులు ఆరోగ్యం కాపాడితేనే గని భవిష్యత్తు నిలుస్తుందని నమ్మిన యాజమాన్యం.. ఆ సిద్ధాంతపు ఆలోచనతోనే సంస్థ వైద్య సేవలకు కొత్త రూపును అద్దుతున్నాయి. ఈ ప్రత్యేక ఆరోగ్య ఉద్యోగ క్యాంపులతో ఉద్యోగులు కూడా స్పందన తెలుపుతున్నారు. గతంలో మామూలు చెకప్ కైనా బయటికి వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు నిపుణులు స్వయంగా వస్తున్నారు. ముందస్తు పరీక్షలతో మా ఆరోగ్యం పట్ల జాగ్రత్త పెరిగిందని ఓ కార్మికుడు ప్రజజ్యోతితో పేర్కొన్నాడు. ఈ సూపర్ స్పెషాలిటీ క్యాంపులు సింగరేణి సిబ్బందికి ఎంతో ఉపయోగంగా ఉన్నాయని, దీంతో చిన్న సమస్యలు కూడా ముందే గుర్తించి చికిత్స పొందగలుగుతున్నామని ఓ సింగరేణి ఉద్యోగి భార్య పేర్కొంది.

### ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యం



**కిరణ్ రాజ్ (ముఖ్య వైద్య అదికారి)**

సింగరేణి ఉద్యోగుల ఆరోగ్య రక్షణను సంస్థ అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంటోంది. చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ యన్. బలరాం సూచనల మేరకు ప్రతి ఏరియాలో సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంపులను క్రమానుగతంగా నిర్వహిస్తున్నాం. ప్రధానంగా బొగ్గు గనుల్లో పని చేసే ఉద్యోగులు ఎదుర్కొనే శారీరక ఒత్తిడి, ధూళి ప్రభావం, ఊపిరితిత్తుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని కార్డియాలజీ, న్యూరో, గ్యాస్ట్రో, యూరో, కిడ్నీ వంటి విభాగాల్లో నిపుణ వైద్యుల సేవలను అందిస్తున్నాం. ఈ కార్యక్రమాల వల్ల ఉద్యోగులు, వారి కుటుంబాలు ముందుగానే ఆరోగ్య సమస్యలను గుర్తించి చికిత్స పొందే అవకాశం కలుగుతోంది. దీంతోపాటు టెలీమెడిసిన్ సేవలు, హెల్త్ రికార్డు డిజిటలైజేషన్ వంటి ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టి ఉద్యోగుల ఆరోగ్యం పట్ల తగు చర్యలను తిసుకుంటున్నాం.

## ఘనంగా కొమరం భీమ్ 85వ వర్ధంతి

- డాక్టర్ అరుణ్ పై పెట్టిన కేసును కొట్టివేయాలి
- తుడుం దెబ్బ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కల్తి సత్యనారాయణ డిమాండ్

**టేకులపల్లి,అక్టోబర్12,ప్రజాజ్యోతి:** కొమురం భీమ్ 85 వ వర్ధంతిని తుడుందెబ్బ జాతీయ కో కన్వీనర్ రాష్ట్ర జెఏసి కల్తీ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం టేకులపల్లి బస్టాండ్ సెంటర్లోని కొమురం భీమ్ విగ్రహానికి పూల మాల వేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం పాలనకు వ్యతిరేకంగా జల్ జమీన్ జంగిల్ నినాదంతో కొమురం భీం ఆదివాసీల తరపున అలుపెరగని పోరాటం చేశారని ఆదివాసీలకు ఆనాడే పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. అడవితల్లిని నమ్ముకొని అతి సామాన్యమైన జీవనం కొనసాగిస్తూ, గోండులుగా జీవనాన్ని గడిపేవారు. చుట్టుపక్కల కేరమెరీ మండల సుర్ధపూర్ పరిసరాల్లో రెండు కొండలమధ్య జోడేఘాట్ లో ఆ భూములన్నీ కలిసి 12 గ్రామాలుగా రూపాంతరం చెందాయి అని తెలిపారు. 300 మంది గిరిజనులకు గిరిలా పోరాటాలు,యుద్ధ విద్యలు నేర్పి, వారందరూ కలిసి ఆసిఫాబాద్ కలెక్టర్కు తమ భూములకు పట్టాలు కావాలని అర్జీ పెట్టుకున్నారు.స్పందన కరువు కావడంతో ఆయుధం పట్టకతప్పలేదు భీమ్ నాయకత్వంలో జోడెన్ గాట్ కేంద్రంగా గెరిల్లా పోరాటాలు 1940 సెప్టెంబర్ 10 అశ్వయుజ పౌర్ణమి రోజు ఆసిఫాబాద్ తాసిల్దారు నైజాం సైన్యాన్ని వెంటబెట్టుకొని భీమ్ కొరకు గాలింపుచర్యలు చేపట్టి కొమరం భీమ్ హత్య కుట్రలు చేశారు.సైన్యం ఆశపెట్టిన ప్రతిఫలానికి లొంగిపోయిన ఒక ద్రోహి కుర్ద్ పటేల్ అని భీమ్ అనుచరుడు నిద్రిస్తున్న కొమరం భీం పై తూటాల వర్షం కురిపించటం వలన భీమ్ అక్కడికక్కడే మరణించారు అని ఆయన తెలిపారు.అదేవిధంగా 1/70, పెసా చట్టం అమలు చేయాలని, ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ ఆనాడు నిజాం పాలనకు వ్యతిరేకంగా విరచిత పోరాటాన్ని కొమురం భీం చేశారని ఆయన సేవలను కొనియాడారు.సెప్టెంబర్ 28న భద్రాచలం ధర్మ యుద్ధం ఆ సభ ఆదివాసి జన సమూహాన్ని చూసి తట్టుకోలేక కొందరు లంబాడి నాయకులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ పై తప్పుడు కేసులు పెడుతూ ఆదివాసుల ఉద్యమాని అణచివేయడానికి కుట్రలు పన్నుతున్నారని వారు భయపడితే భయపడేది లేదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.అరుణ్ పై పెట్టిన కేసులను తక్షణమే కొట్టివేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టుకు సమర్పించిన నివేదిక సంబంధించిన సమాధానాలు తెలపాలని వారన్నారు. లేనిపక్షంలో తుడుం దెబ్బ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదే రామకృష్ణ మండల తుడుందెబ్బ కోశాధికారి, ఈసాల రవి దొర, మాడే నవీన్, వాసం అనిల్, వాసం శ్రీను, పూణెం దేవరాజు, పూణే వెంకటేశ్వర్లు, మోకాళ్ళ రవీందర్, ముడిగా హరీష్, పూణెం నాగరాజ్, ఈసం సత్యం తదితరులు పాల్గొన్నారు.

